# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




## వ్యవసాయ పనిముట్లు అద్దెకిచ్చే కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వాపురం సెప్టెంబర్ 20: (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో బుధవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పరికరముల అద్దె కేంద్రాన్ని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్, రోటవేటర్, కల్టివేటర్, విత్తనాలు, ఎరువులు చల్ల యంత్రం, వరిగడ్డి కట్టే యంత్రంలనుస్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీడీవో గంట వరప్రసాద్, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, అమరేందర్, అశ్వాపురం ఉపసర్పంచ్ చందులాల్, ఏపీఎం సత్యనారాయణ, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జోన కేత్రి, అమల, లలిత తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి: ప్రభుత్వ విప్ రేగ

అశ్వాపురం, సెప్టెంబర్ 20:(వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు, రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం సుమారు రూ కోటి 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్ , పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు ప్రజల అవసరాలను గుర్తించి అడగకుండానే అన్ని ఇస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనేక పథకాలు తీసుకువచ్చి పేదోళ్ల పెద్ద కొడుకులా నిలిచారని అన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందిని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆయన అన్నారు.

ప్రతి పల్లెకు పక్కా రోడ్ల నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది అని, గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడి సహాయం చేయాలని దృఢ సంకల్పంతో రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు తాటి పూజిత, సర్పంచులు మర్రి మల్లారెడ్డి, కోడి కృష్ణవేణి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో గంట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ లో తేజావత్ బెల్లయ్య నాయక్ కృషివల్లే గిరిజన ఆరాధ్య దైవం రాంజీ గోండ స్టాంప్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో : నిర్మల్ లోని పురాతన చరిత్రలో పేరుగాంచిన గిరిజన ఆరాధ్య దైవం రాంజీగొండ్ విగ్రహం దగ్గర బుధవారం రోజున అమరుల స్తూపం వద్దకు వెళ్లి నా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్. అనంతరం మాట్లాడుతూ తెజవత్ బెల్లయ్య నాయక్ యొక్క కృషి గిరిజన ఆరాధ్య దైవమైన రాంజీ గోండు స్థూపాన్ని మరియు విగ్రహాన్ని నిర్మించి ఆనాటి చరిత్ర ఈ ప్రపంచానికి రాంజీ గోండి యొక్క గుర్తింపుగా పోరాటస్ఫూర్తిని తెలియజేసి ఆ రోజు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణ సంఘర్షణ సమితి స్థాపించి నిర్మల్ లోని రాంజీ గోండు స్థూపం నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రగా వెళ్లి తెలంగాణ సాధన కోసం రాంజీ గొండ్ పోరాట స్ఫూర్తిని పులికి పుచ్చుకున్న బెల్లయ్య నాయక్ కృషిలో భాగంగానే నేడు భారత ప్రభుత్వం రాంజీ గోండి యొక్క పోస్టల్ స్టాంప్ విడుదల చేయడం జరిగింది. గిరిజన ఆదివాసి ప్రజల సంస్కృతి సంప్రదాయాలను గిరిజన జాతి పట్ల ఎంతో అపార అనుభవం కలిగిన బెల్లయ్య నాయక్ వెంట నేను నడవడం వారి మార్గదర్శకంలో పని చేస్తున్నందుకు నేను గర్విస్తున్నాను అని అన్నారు గిరిజన పోరాట స్ఫూర్తిని గుర్తించి గిరిజన మన్యం వీరుడైన రాంజీ గోండ స్మారకంగా పోస్టల్ స్టాంప్ విడుదల చేసినందుకు భారత ప్రభుత్వానికి మా గిరిజన జాతి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే తెలంగాణ ఉద్యమ వీరుడు అయిన ముగ్ధం మొహిద్దుద్దీన్ గారి పోరాట స్ఫూర్తిని కూడా గుర్తించినందుకు భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారూ ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు బత్తుల రంజిత్ రాసామళ్ళ అశోక్ బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు సూర్యకాంత్ మరియు సోఫియాన్ వెంకటస్వామి రోహిదాస్ జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి: చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనీ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం సిరిసిల్ల లోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు క్రీడలలో రాణించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, మంత్రివర్యులు కేటీ రామారావు చదువుతో పాటుగా, క్రీడలకు పెద్ద పీట వేస్తున్న తరుణంలో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షి%శీ%చారు. మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ గారు పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం పూట మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో వచ్చే నెల 24 తారీఖు నాడు దసరా కానుకగా ఉదయం పూట అల్పహార%శీ% కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల నుండి క్రీడాకారులను తయారు చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి ఆయా గ్రామాల్లో యువకులు, విద్యార్థులు క్రీడల్లో రాణించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు కనీసం అరగంట పాటు వ్యాయామం క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వం పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. నేడు యువకులు గ్రామాలలో పట్టణాలలో సెల్ ఫోన్లు కు పరిమితమై క్రీడల పట్ల ఆసక్తి చూపడం లేదని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట అయిన క్రీడలు వ్యాయామం పై దృష్టి పెట్టాలన్నారు. సిరిసిల్ల పట్టణంలో అధునాతన వసతులతో నిర్మించిన మినీ స్టేడియం ను యువకులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కబడ్డీ, వాలీ బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చక్రపాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి శ్రీనువాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్,కౌన్సిలర్ లక్ష్మినారాయణ, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రాందాస్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరి దేవత ప్రభాకర్, వ్యామయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత: ఎంపిపి బాలాజీ రావు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్20(వాయిస్ టుడే): స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ్ భారత్ బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు,ఎస్సే రైటింగ్,డ్రాయింగ్ మహిళలకు ముగ్గుల పోటీలు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బాలాజీ రావు ఎంపిడిఓ శశికళ హాజరై స్వచ్ భారత్ ఆవశ్యకతను,పరిసరాల పరిశుభ్రత ను విద్యార్థులకు అవహగన కల్పించడం జరిగింది,అనంతరం పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల రమేష్, ఎంపిఓ ఫయాజ్, కార్యదర్శి కనుకరాజ్,ప్రధానోపాధ్యాయులు బషీర్, యస్ ఎం సి చైర్మన్ ఆర్ మల్లయ్య , మహిళ సంఘాల నాయకులు ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సమ్మె ప్రారంభం

### -ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరప తలపెట్టిన సమ్మె సుల్తానాబాద్ మండల కేంద్రంలో లితాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెశిబిరాన్ని ఏఐటియుసి పెద్దపల్లి డిస్టిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ ప్రారంభించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఇంతవరకు అమలు చేయకుండాకేవలం జీఓలకే పరిమితం అయ్యారని ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తారు.మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రాగి జావా పోయాలని,దసరా నుండి టిఫిన్ పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగా వింతగా హాస్యాస్పందంగా ఉందన్నారు.

## సత్యశోధక్ సమాజ్ 150 సంవత్సరాల మహోత్సవాల వాల్ పోస్టర్ విడుదల

కామారెడ్డి పట్టణం (వాయిస్ టుడే) భారతీయ విద్యార్థి మోర్చా బీవీయం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150 సంవత్సరాల ఐతున్న సందర్భంగా గోడ పత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పులే దంపతులు కలిసి ఈ సత్యశోధక్ సమాజ్ 24సెప్టెంబరు 1873 లో స్థాపించి నిర్మాణం చేసి పురోహితుల ద్వారా నిర్మాణమైన అసత్యమైన అసమాన వ్యవస్థలో సత్యాన్ని వెలికి తీసి ఈ దేశ ప్రజల మానసిక స్వాతంత్రానికి సత్యశోధకు సమాజ్ ద్వారా విరామమెరుగని పోరు చేశారు. 1873లో స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఉద్యమం మూలవాసుల సాంస్కృతిక స్వాభిమాన స్వతంత్ర ఉద్యమంలో రూపాంతరం చెందడానికి మహాత్మా పూలే అనేక రచనలు చేశారు. అసమానతులను తన్ని తరమాలని సమసమాజ నిర్మాణం కావాలని ఆయన కృషి చేశారన్నారు.150 సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా ఈనెల 23వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారీ సభ నిర్వహించడం జరుగుతోంది. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే మహనీయులను ఆదర్శంగా తీసుకొని అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దామని అందరు సమానమే అనే చాటి చెబుదాం.ఈ సభకు ముఖ్య అతిథిగా బామ్సెప్ జాతీయ అధ్యక్షులు వామన్ మెశ్రం గారు వస్తున్నారు. అలాగే వివిధ సంఘ నాయకుల ప్రసంగాలు ఉండడం జరుగుతోంది. ఈ సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దాం.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ జగన్నాథం,బీవీఎం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్బాస్, టిపీటీఫ్ జిల్లా అధ్యక్షులు అనిల్, బిసి సంగం జిల్లా అధ్యక్షులు నాగరాజు, శివరాం, టీజేస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,అంజయ్య, హన్మాండ్లు,వినోద్,తదితరులు సంఘాలు పాల్గొన్నాయి.



## మహిళా బిల్లు కోసం కృషి చేసిన కవితకు శుభాకాంక్షలు వెల్లువ

మెదక్ మనోహరాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి :- మహిళా బిల్లు కోసం విశేషంగా కృషి చేసిన కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం ఉద్యమించిన బిఆర్ఎస్ పార్టీ భారత జాగృతి అధ్యక్షురాలు కవితను బుధవారం రోజున, ఎంఎల్ సి కవిత ను మర్యాద పూర్వకంగా కలిసినా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కెసిఆర్ సేవాదళం ప్రధాన కార్యదర్శి మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి మరియు మనోహరాబాద్ మండల ఉపసర్పంచుల అధ్యక్షులు కోనేపల్లి గ్రామ ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్ పాటు పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. పట్టణంలోని ఆయా కాలేజీల విద్యార్థినులు కూడా కవితను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు .

## మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం

### కానీ మోడీ ప్రభుత్వానికి మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదు

### వచ్చే పదేళ్ల వరకు మహిళా బిల్లు అమలులోకి వచ్చే పరిస్థితి లేదు

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కానీ మోడీ ప్రభుత్వానికి మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరు వల్ల వచ్చే పదేళ్ల వరకు మహిళా బిల్లు అమలులోకి వచ్చే పరిస్థితి లేదు అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలోనే మహిళా బిల్లు అమలులోకి వచ్చే విధంగా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మంగళవారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన మహిళా బిల్లు తీరును గమనిస్తే.. వచ్చే ఎన్నికలలో మహిళా బిల్లు రిజర్వేషన్లు వర్తించవు అని స్పష్టం అవుతోంది అని వినోద్ కుమార్ తెలిపారు. 2002 లో చేసిన 82 వ రాజ్యాంగ సవరణ ప్రకారం 2026 తరువాతనే డీ-లిమిటేషన్ జరుగుతుందని, 2031 లో జనాభా గణన ఉంటుందని, వివిధ రకాల ప్రాసెస్ పూర్తి అయిన తర్వాతనే మహిళా బిల్లు అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇది మోడీ ప్రభుత్వానికి ఎంత మాత్రం మంచిది కాదని, మహిళా బిల్లుపై మహిళలకు ఆశలు కల్పించి ... ఆచరణలో మాత్రం మోడీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతోందని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.2031లో జన గణన పూర్తయిన తర్వాత అంటే.. మరో పదేళ్ల పాటు మహిళా బిల్లు అంశం కొనసాగుతుందని స్పష్టం అవుతోంది అని వినోద్ కుమార్ అన్నారు. ఆ తరువాత పార్లమెంటులో మళ్ళీ చట్టం చేస్తేనే మహిళా బిల్లు సాధ్యం అవుతుంది అని వినోద్ కుమార్ తెలిపారు.షెడ్యూలు ప్రకారం 2021లోనే జనగణన ప్రక్రియ మొదలు కావాల్సి ఉన్నప్పటికీ.. కరోనా కారణంగా ఇప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. డిజిటల్ పద్ధతిలోనే జనాభా లెక్కల సేకరణ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినా 2031లో సెన్సెస్ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నదని, ఆ లెక్కల ప్రక్రియ పూర్తయ్యి దాని ఆధారంగా డీలిమిటేషన్ పూర్తయిన తర్వాత మహిళా రిజర్వేషన్ ఖరారు కానున్నదని కేంద్ర ప్రభుత్వం ఈరోజు పార్లమెంటులో ప్రవేశ పెట్టిన మహిళా బిల్లు ప్రక్రియ స్పష్టం చేస్తోందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్రం తీసుకొచ్చిన మహిళా బిల్లు ఆచరణలోకి రావాలంటే రాజ్యాంగానికి సవరణలు (ఆర్టికల్ 230-ఏఏ, 230ఏ, 232ఏ, 334) జరగాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా ప్రజా ప్రాతినిధ్య చట్టానికీ సవరణలు అనివార్యం అని వినోద్ కుమార్ తెలిపారు.

## ముగిసిన క్రీడాపోటీలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్20(వాయిస్ టుడే): సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం జరిగిన ఎస్ జి ఏఫ్ అథ్లెటిక్స్ మండలం క్రీడాపోటీలు బుధవారం తో ముగిశాయి. అండర్ పధ్నాలుగు పదిహేడు సంవత్సరాల బాల బాలికల విభాగంలో పరుగు పందెం, డిస్కస్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. పోటీల లో గెలుపొందిన విజేతలకు మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, ప్రభాకర్ రావు,మండల ఎస్ఎఫ్ సెక్రటరీ దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యా యులు ఉన్నారు..